# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.02.01.2025.

**పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు**

- ☐ **సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి, పదవి వీరమణ పొందడం అభినందనీయం.**
- ☐ **ఇన్ని రోజులు చట్టాలకు అనుగుణంగా విధులు నిర్వహించారు, మనమంతా ఒకే పోలీసు కుటుంబం.**
- ☐ **పోలీసు డిపార్ట్మెంట్ లో ప్రజా సేవకే మీ సమయం, శక్తి అన్ని వినియోగించినందుకు డిపార్ట్మెంట్ తరపున ధన్యవాదాలు.**

ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి ది.31.12.2024 తేదిన పదవీ విరమణ చేసిన ఆరుగురు పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్., గారు వారి కార్యాలయం నందు డి.సి.పి.కృష్ణమూర్తి నాయుడు గారు మరియు పోలీస్ అధికారులతో కలిసి సుదీర్ఘకాలం పాటు పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు సమర్ధవంతమైన సేవలు అందించినందుకు గాను పదవీ విరమణ చేసిన అధికారులను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికినారు.

**పదవీవిరమణ పొందిన వారి వివరాలు :**

| **క్ర.సం** | **పేరు** | **హోదా** | **విధులు నిర్వహణ** |
|---|---|---|---|
| (1) | శ్రీ వి.సత్యనారాయణ | రిజర్వ్ సబ్ఇన్స్పెక్టర్ | సి.ఎస్.డబ్ల్యూ. |
| (2) | శ్రీ అబ్దుల్ రషీద్ | అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ | వి.ఆర్. |

| | | | |
|---|---|---|---|
| (3) | శ్రీ ఎ.శరాబంది రావు | అసిస్టెంట్ సబ్ఇన్స్పెక్టర్ | వన్ ట్రాఫిక్ పి. ఎస్. |
| (4) | శ్రీ పి.వి.రమణ | అసిస్టెంట్ రిజర్వ్ సబ్ఇన్స్పెక్టర్ | సి.ఏ.ఆర్. |
| (5) | శ్రీ జి.వి.రాఘవరావు | క్లాస్ –4 | సి.పి.ఓ |
| (6) | శ్రీ బి.ఊర్మిళ | క్లాస్ –4 | సి.ఏ.ఆర్. |

ఈ కార్యక్రమంలో డి.సి.పి. కృష్ణ మూర్తి నాయుడు గారు, ఏ.ఓ శ్రీమతి సునీత గారు, ఏ.సి.పి. శ్రీ ప్రసాద రావు గారు, ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ ఎం. సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు మరియు అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

★ ★ ★